క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవాబుపేట: మండలంలో 29 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆయా గ్రామాల లబ్ధిదారులకు అధికారులు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్, ఆర్‌ఐ కిరణ్, కాంగ్రెస్ నాయకులు బంగ్ల రవి, రాంచంద్రయ్య, భూపాల్‌రెడ్డి, లింగం, నవాజ్ రెడ్డి, రాజేష్.

నేడు ధర్మయుద్ధ మహా సభకు మందకృష్ణ రాక

జడ్చర్ల టౌన్: జిల్లా కేంద్రంలోని విజన్‌గార్డెన్‌లో గురువారం నిర్వహించే మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఎమ్మెస్పీ, ఎమ్మార్పీ ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి జంగయ్య మాదిగ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తదనంతరం తెలంగాణ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేయకుండానే నియామకాలు చేపట్టడాన్ని నిరసిస్తూ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీహరి, నర్సింహ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి

జడ్చర్ల టౌన్: జడ్చర్ల ప్రభుత్వ టీడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల విద్యార్థి యువరాజ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఏటీడీఓ చీన్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో యువరాజ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఆయనతో పాటు జీవీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌నాయక్, ఉపాధ్యాయ బృందం సైతం అభినందించారు.

నేటి నుంచి మిషన్ భగీరథ నీళ్లు బంద్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జాతీయ రహదారి 44 రోడ్డు వైండింగ్ కారణంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ మారుస్తుండడంతో మూడు రోజుల పాటు నీటి సరఫరా నిలిపేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో 7వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 10వ తేదీ ఉదయం 8 గంటల వరకు మల్లేబోయిన్‌పల్లి నీటిశుద్ధి కేంద్రానికి మూడు రోజులు నీటి సరఫరా నిపేస్తున్నట్లు తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ, దివిటిపల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీకి నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

భూత్పూర్: మండలంలోని కప్పెట గ్రామానికి చెందిన బోయ రమేష్ గుడిసే నాలుగు రోజుల క్రితం దగ్ధమైంది. దీంతో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతిరెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

దీపాల స్టాండ్లు అందజేత

దేవరకద్ర: కార్తీక మాసం పురస్కరించుకుని ప్రత్యేకంగా దీపాలను వెలిగించడానికి తయారు చేసిన దీపాల స్టాండ్లను దేవరకద్రలోని శివాలయానికి పలువురు మహిళా భక్తులు బుధవారం రాత్రి అందజేశారు. కార్తీక దీపాలు ప్రతిరోజు స్టాండ్‌లపై వెలిగించడానికి అవకాశం ఉంటుందని మహిళలు తెలిపారు. నాగుల పంచమి సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో స్టాండ్లపై దీపాలను వెలిగించారు. ప్రత్యేకంగా రూపొందించిన దీపాల స్టాండు వెలుగులు అందరిని అలరించాయి.

వ్యక్తి అదృశ్యం



భూషమోని బంగారు (ఫైల్)

మిడ్జిల్: వ్యక్తి అదృశ్యమైన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని వెలుగొమ్ములకు చెందిన భూషమోని బంగారు(45) మంగళవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు దగ్గర పని ఉందని ఇంటి నుంచి వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు మిడ్జిల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

సక్రమంగా సమగ్ర సర్వే

- మొదటిరోజు 15,345 ఇళ్లకు స్టిక్కర్లు
- బ్రహ్మణవాడిలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ తనిఖీ
- 49 వార్డుల్లో 78,696 ఇళ్లు గుర్తింపు



జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవాడిలో ఇంటికి స్టిక్కర్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలో మొదటిరోజు బుధవారం 15,345 ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. దీని కోసం ఈ పాటికే 525 మంది ఎన్యుమరేటర్లు, 53 మంది సూపర్‌వైజర్లను నియమించారు. వారిలో 504 మంది ఎన్యుమరేటర్లు హాజరయ్యా రు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి 27వ వార్డులోని బ్రహ్మణవాడిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు తగు సూచనలిచ్చారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 49 వార్డుల్లో 78,696 ఇళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన ఇళ్లను ఈనెల 7, 8వ తేదీల్లో పూర్తి చేయనున్నారు. 9నుంచి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించనున్నారు.

- చిన్నచింతకుంటలో సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్‌లో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఎన్యుమరేటర్లు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కురుమూర్తి స్వామి జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, కంట్రోల్ రూంను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, మహిళా సమైఖ్య ఏపీఎం విష్ణు చారి, ఎంపీఓ అనీల్‌కుమార్ ఉన్నారు.
- గ్రామాల్లో సర్వే సక్రమంగా చేయాలని అడిషనల్ డీఆర్‌డీఓ ముసాయిదాబేగం పేర్కొన్నారు. గండేడ్ మండలంలోని వెన్నాచేడ్, గండేడ్, చిన్నవార్వాల్, రుసంపల్లి, బల్సుర్‌గొండ తదితర గ్రా మాల్లో ఆమె పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్యుమరేటర్లతో మాట్లాడారు, ఎమైనా సమస్యలున్నాయా? స్పష్టమైన సమాచారం పొందుపరుస్తున్నారా లేదా అన్న విషయాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పక్కా సమాచారం నమోదు చేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పాఠశాలలో ఉన్న కంప్యూటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవన్న, ఎంఈఓ జనార్దన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లమ్మ పాల్గొన్నారు.
- సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్లు జడ్చర్ల మండలంలో జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కేటా యించిన ప్రాంతానికి సంబంధించి ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇళ్లకు స్టిక్కరింగ్ వేస్తున్నారు. 9నుంచి సర్వే ప్రారంభం కానుంది. ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయులను నియమించటంతో వారు మధ్యాహ్నం ఇళ్లకు వెళ్తున్నారు. దీంతో చాలా ఇళ్లు తాళం వేసి ఉండటం, ఇంట్లో ఎవరు లేకపోవటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. సర్వే కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌లు పరిశీలించారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా అన్ని ఇళ్లకు స్టిక్కరింగ్ వేయాలని ఎన్యుమరేటర్లకు వారు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ లక్ష్మారెడ్డి స్టిక్కరింగ్, జాబితా సిద్ధం చేయడాన్ని పరిశీలించారు.
- దేవరకద్ర మండల కేంద్రంతో పాటు గోపన్పల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పరిశీలించారు. దేవరకద్రలోని వివిధ వార్డుల్లో, గోపన్పల్లిలో జరిగిన ఇంటింటి సర్వేను అధికారులు పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఈఓ సీత్యానాయక్ పాల్గొన్నారు.
- సామాజిక సర్వే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి స్టిక్కరింగ్ కార్యక్రమం కొనసాగుతున్నట్లు నవాబుపేట ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. బుధవారం మండలంలో స్టిక్కరింగ్ చుస్తున్నట్లు దీన్ని రెండు రోజుల్లో పూర్తి చేసి సర్వే ఘనన ప్రారంబిస్తామని ఆయన వివరించారు.



వెన్నాచేడ్‌లో సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ ముసాయిదాబేగం



జడ్చర్లలో సర్వేను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ



దేవరకద్రలో సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

ధాన్యం ఆరబెట్టి తీసుకురావాలి

- సన్నరకం ధరకు రూ.500 బోనస్
- కలెక్టర్ విజయేందిర బోయి



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

కోయిల్‌కొండ: రైతులు వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా తీసుకురావాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మండలంలోని ఆచార్యపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. తేమశాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేయాలన్నారు. ప్రభుత్వం సన్నరకం ధరకు అదనంగా రూ.500లు బోనస్ చెల్లిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మల్కాపూర్‌లో సమగ్ర ఇంటింటి సర్వే ఇండ్ల జాబితాను తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి సిక్టర్ వేయాలని, సమగ్రంగా సమాచారం సేకరించాలన్నారు. సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్లకు ఇంటి యజమానులు, కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజాగణేష్, ఎంపీడీఓ కాళప్ప, ఎంఈఓ వెంకటాజీ, ఐకేపీ ఇన్‌చార్జి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కులగణన నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకం



తెలంగాణ చౌరస్తాలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ కులగణన సర్వే చేపట్టడం దేశంలోనే చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య అన్నారు. కులగణన సర్వే చేపట్టినందుకు ఓబీసీసెల్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం తిరుపతయ్య మీడియాతో మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రలో రాహుల్‌గాంధీ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని బలహీనవర్గాల విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కులగణన చేపట్టకుండా బలహీన వర్గాలకు అన్ని విధాల మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ సమగ్ర సర్వే చేపడుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఓబీసీసెల్ నాయకులు, కార్యకర్తలు ఈ సర్వేలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్, నాయకులు అశోక్ యాదవ్, టీవీ గౌడ్, కృష్ణయ్య, గిరిగౌడ్, గోవర్ధన్, శ్రీశైలం పాల్గొన్నారు.

దళారుల చేతుల్లో మోసపోవద్దు



దోనూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటి చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి

మిడ్జిల్/మహమ్మదాబాద్: మండలంలోని దోనూర్ గ్రామంలో సింగిల్ విండో కార్యాలయం ద్వారా వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, సీఈఓ బాల్‌రెడ్డి, సాయిలు, గౌస్, వెంకటయ్య, నర్సింహ, రవి, మల్లేష్, బంగారు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం మద్దతు ధరకే వరిధాన్యం కొనుగోలు చేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ తెలిపారు. మండలంలోని చౌదర్‌పల్లి, మంగంపేట్, మొకర్లాబాద్, జూలపల్లి, దేశాయిపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతిబాయి, బీసీ నాయకుడు ముకుందం, ఏఓ నరేందర్, ఏఈఓ నిఖిత, ఏపీఎం సునీత, సీసీ ఇందిర, లక్ష్మణ్, మైబయ్య, బాలకిష్టయ్య పాల్గొన్నారు.

గండేడ్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గండేడ్ మండలంలోని వెన్నాచేడ్, చిన్నవార్వాల్, రుసుంపల్లి, కొండారెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి, మన్సూర్‌పల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవన్న, ఏపీఎం బాలకృష్ణ, సీసీలు వసంత, అనురాధ, మాజీ సర్పంచులు అనంతలక్ష్మారెడ్డి, గోపాల్, శిరీష, మాజీ పీఏసీఎస్ చైర్మన్ శంకరయ్య, పులిందర్‌రెడ్డి, దస్తయ్య, అంజనేయులు, వెంకటయ్య, నర్సింహరెడ్డి, శరణప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఎంహెచ్‌ఓ

పాలమూరు: ఇటీవల జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కృష్ణ బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు.

డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



పీయూ అడ్మినిస్ట్రేషన్ భవనం వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూ పరిధిలోని ఎస్వీఎం డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తోందని, యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పీయూ అడ్మినిస్ట్రేషన్ భవనం ముందు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కొంతకాలంగా పరీక్ష ఫీజుల కంటే ప్రతి సెమిస్టర్ వారికి రూ.200 నుంచి రూ.300 అధికంగా వసూలు చేస్తున్నారని, ఈ విషయంపై అధికారులకు గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కళాశాలపై చర్యలు తీసుకుంటామని వీసీ జీఎన్ శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్, జేఏసీ చైర్మన్ రాము, నాయకులు గణేష్, శేఖర్, రవి తేజ, ఆంజనేయులు, మల్లేష్, పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల యాజమాన్యానికి నోటీసులు..

ఎస్వీఎం కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పీయూ అధికారులు చర్యలు చేపట్టారు. అధిక ఫీజులు వసూలు చేయడానికి గల కారణాలు, నిజంగానే ఫీజులు వసూలు చేశారా, అనే అంశాలపై సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఒక వేళ నిజంగానే అధిక ఫీజులు వసూలు చేస్తే కళాశాల అఫ్లియేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యాలు వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని వీసీ జీఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ఓ చారిత్రక నిర్ణయం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



హన్వాడలో కుటుంబ సర్వేపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్/హన్వాడ: సమగ్ర కుటుంబ సర్వే ఓ చారిత్రక నిర్ణయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. సర్వేలో సేకరిస్తున్న అంశాలు, తదితర వివరాల సేకరణపై అధికారులతో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు, ప్రజా అవసరాల పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే వల్ల అందరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందుతాయని, సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

➪ రైతును రుణ విముక్తుడిని చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎఫ్ఏసీఎస్ ఆవరణలో, ఇబ్రహీంబాద్‌లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎఫ్ఏసీఎస్ చైర్మన్ వెంకటయ్యతో మాట్లాడారు.

➪ వానాకాలంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మండలంలోని దివిటిపల్లి రైతువేదిక వద్ద వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ నాయకులు కావాలని ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తూ, రైతులను కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దళారీ వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ప్రయత్నాలు చేస్తూ, రైతును గోసకు గురిచేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్లు హన్మంతు, ఖాజాపాషా, చిన్న, తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపీడీఓ యశోద, ఏపీఎం సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, ఎండీ కలీం, బొక్కి రాములు, లింగం, షబ్బీర్, అంజి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


జిల్లా మహాసభల వాల్‌పోస్టర్ విడుదల



మహమ్మదాబాద్/మిడ్జిల్: సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీ నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా 8న జరిగే జిల్లా మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. మహాసభలకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టీ సాగర్, ఆర్ వెంకట్, రాములు, విజయలక్ష్మిలు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బోయిని నర్సింహులు, పాండు, అంజిలయ్య, వెంకటేశ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

➪ 8, 9వ తేదీల్లో జడ్చర్లలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభల కర పత్రాలను మిడ్జిల్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, కేశవులు, జంగయ్య, వెంకటయ్య, బాలస్వామి, యాదయ్య, తిరుపతయ్య, అచ్చులయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



మిడ్జిల్: గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి అన్నారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు భీమయ్య, శ్రీకాంత్, శ్రీశైలం, ఆంజనేయులు, రాములు, శ్రీనువాసులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కేసులు మాఫీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఉద్యమంలో భాగంగా సకల జనుల సమ్మెలో ఉద్యమ కారులపై పెట్టిన కేసులు మాఫీ కోసం కృషి చేస్తానని పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం టీఎన్‌జీఓ భవన్‌లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్ర సాధనకు 2011లో సకలజనుల సమ్మె పోలీస్ కేసులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మాఫీకి ప్రయత్నిస్తానని తెలిపారు. టీఎన్‌జీఓ మాజీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేసుల్లో ఉన్న వారందరూ ఈ నెల 19న తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలని, వారందరికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి చంద్రానాయక్, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు.


పదేళ్లలో ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ చేసిందేమీలేదు



సమావేశంలో మాట్లాడుతున్న రాములుయాదవ్

స్టేషన్ మహబూబ్‌నగర్: గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు చేసిందేమీలేదని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరాపార్క్‌లో జరిగిన ఆటో జేఏసీ ధర్నాలో కేటీఆర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ఆటోడ్రైవర్లు ఎంతో ఇబ్బందులు పడినా అప్పటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. నాడు ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించారని, ఇప్పుడు కేటీఆర్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ బాబుమియా, నాయకులు హాష్మి, రాజు, అబ్దుల్ ఖాదర్, కృష్ణారెడ్డి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల హామీలు అమలు చేయాలి



కలెక్టరేట్ ముందు నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేస్తున్న పెన్షనర్లు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకుడు రామదాసు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ముందు నల్లబ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు 11 నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్‌డీఓ నవీన్, ఎస్‌టీఓ శ్రీనివాస్‌లకు అందజేశారు. గౌరవాధ్యక్షులు కె.ఆంజనేయులు, కార్యదర్శి బి.నరసింహ, ఉపాధ్యక్షులు జి.రాములు, యం.ప్రకాశ్ రావు, కిష్టయ్య, సత్యనారాయణ, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
మహబూబ్‌నగర్ - II బ్రాంచ్ (Sol ID: 03501) - మహబూబ్‌నగర్ రీజియన్
మొబైల్ నం : 9490501008, ఇ-మెయిల్: ubin0803502@unionbankofindia.bank
Ref.03501/SARFAESIA/Possession Notice/42860806/2024-25 తేది:01-11-2024
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (1)) (స్థిరాస్తి కోసం)
[illegible] 01.08.2024 [illegible]
రుణగ్రహీత/అప్లికెంట్ : M/s [illegible] | ప్రొప్రైటర్ : [illegible]
చిరునామా: 1-7-153/A/1, [illegible] మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్ నం.9885295084
గ్యారంటార్ : [illegible] ఇం.నం.4-120, [illegible] మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్ నం.9849068867
[illegible] రూ.74,04,991/- [illegible] 01 నవంబర్ 2024 [illegible] రూ.74,04,991/- [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-II బ్రాంచ్(Sol id:03501) [illegible]
ఆస్తి వివరాలు:
[illegible] ఇ.నం.1-7-49 & 1-7-49/1 [illegible] 467-00 [illegible] CIF ID:33516420, [illegible] (Sol id:03501) [illegible] CIF ID:42860806 [illegible]
తేది:01.11.2024 Sd/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం : మహబూబ్‌నగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-II బ్రాంచ్ (Sol id:03501)

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. అంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శిఖరు, యాడ్స్ మేనేజర్ - 9951602029

రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797